యూనిట్ 2

# 7. ఎందుకని?



కోయిల పాడేదెందుకని? పాటలు బాగా పాడమని

కోడి కూసేదెందుకని? వేకువ జామున లేవమని





నెమలి ఆడేదెందుకని? ఆనందంగా ఉండమని

ఉడత గంతులు ఎందుకని? చింతలు లేక మెలగమని





పావురం చెప్పేదేమిటని? శాంతిని ఎపుడూ కోరమని

తాబేలు చెప్పేదేమిటని? తొందరపాటు తగదని





సాలీడు చెప్పేదేమిటని? పట్టుదలగ పైకెదగమని

కుందేలు చెప్పేదేమిటని? ఖుషీఖుషీగా ఉండమని





ఒంటెలు చెప్పేదేమిటని? ఒంటరితనం వీడమని

చేపలు చెప్పేదేమిటని? చురుకుగా ఎప్పుడు ఉండమని



© SCERT not to be republished



# ఇవి చేయండి



## I వినండి – మాట్లాడండి



(అ) గేయాన్ని పాడండి. అభినయించండి.

(ఆ) పాఠంలో ఉన్న చిత్రాన్ని చూడండి. చిత్రంలో ఏమేమి ఉన్నాయో చెప్పండి.

(ఇ) పాఠంలో ఉన్న చిత్రంలో జంతువులు కాకుండా మీకు తెలిసిన మరికొన్ని జంతువులను, పక్షులను చెప్పండి.

(ఈ) గేయం వల్ల మీరు ఏమి నేర్చుకున్నారు?

## II చదవండి



(అ) కింది పదాలను చదవండి. గేయంలో వాటిని గుర్తించి గీత గీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| కోయిల | నెమలి | ఒంటె | ఖుషీఖుషీగా | చెప్పేదేమిటని |
| ఉడత | పావురం | పాటలు | చురుకు | మెలగమని |
| తాబేలు | సాలీడు | కాకులు | లేవమని | పైకెదగమని |

© SCERT not to be republished

(ఆ) కింది బొమ్మలను చూడండి. పదాలు చెప్పండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| నెమలి | తేలు | జెండా | మేక |
|  |  |  |  |
| చేప | తేనెటీగ | గేదె | చెరకుగడ |
|  |  | 2 |  |
| బెండకాయ | అరటిగెల | రెండు | లేడి |

**(ఇ) కింది పదాలను చూడండి. గీత గీసిన అక్షరాల తేడాను గమనించండి.**

గెల - గేదె

చెరకు - చేప

" ఎ" అనే ధ్వని ఉన్న అక్షరం ఏది?

"ఏ" అనే ధ్వని ఏ ఏ అక్షరాలకు ఉంది?

" ె " అని ఉంటే "ఎ" అని చదవాలి.

" ే " అని ఉంటే "ఏ" అని చదవాలి.

**(ఈ) కింది అక్షరాల మధ్య తేడాను గమనిస్తూ చదవండి. వీటితో ఏర్పడే పదాలు చెప్పండి. ఆ పదాలను ఉపయోగించి వాక్యాలు చెప్పండి.**

| | | |
|---|---|---|
| అ | ఎ | ఏ |
| ‌ | ె | ే |
| క | కె | కే |
| గ | గె | గే |
| చ | చె | చే |
| జ | జె | జే |
| ట | టె | టే |
| డ | డె | డే |
| త | తె | తే |
| ద | దె | దే |
| న | నె | నే |
| ప | పె | పే |

| | | |
|---|---|---|
| ‌ | ె | ే |
| బ | బె | బే |
| మ | మె | మే |
| య | యె | యే |
| ర | రె | రే |
| ల | లె | లే |
| వ | వె | వే |
| శ | శె | శే |
| ష | షె | షే |
| స | సె | సే |
| హ | హె | హే |
| ళ | ళె | ళే |

ఉదా: నెల వెల నేల చేను

జనవరి ఒక నెల

(ఉ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల తేడాను గమనిస్తూ చదవండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| గెల | - | గేదె | | రెండు | - | రేవు |
| నెల | - | నేల | | మెరక | - | మేత |
| మెడ | - | మేడ | | పెసర | - | పేను |
| చెరకు | - | చేను | | మెరుపు | - | మేను |

(ఊ) కింది పదాలను, వాక్యాలను ధారాళంగా చదవండి.

| | | | |
|---|---|---|---|
| తెలుగు | తేట | చేను | బెండకాయ |
| వెలుగు | వేరు | టేకు | భారతదేశం |
| నెమలి | వేడి | సేవ | పంటచేలు |
| సెలవు | లేడి | వేరు | అరటిగెల |
| తెలుపు | తేనె | పేరు | తేనెపట్టు |
| మెరుపు | మేక | పేడ | తేట తెలుగు |
| తెలుసు | తేరు | నేరేడు | దేవుడి రథం |

నా పేరు వెంకటరావు.
మా ఊరు వేములవాడ.
నా పేరు మేనక.
మా ఊరు వేమూరు.

## III రాయండి



(అ) కింది అక్షరాలకు ' ె ' ' ే ' చేర్చి రాయండి.

| ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న | ప | బ | మ | య | ర | ల | వ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ె | కె | | | | | | | | | | | | | | | | | | | | |
| ే | కే | | | | | | | | | | | | | | | | | | | | |

(అ) కింది పదాలను చదవండి. వీటిలో తినేవి ఏవి? కిరాణా సామానులు ఏవి? రాయండి.

| | | | |
|---|---|---|---|
| అరిసెలు | దోసెలు | మెంతులు | పూరీ |
| పెసలు | బూరెలు | గారెలు | కందులు |
| మిరియాలు | కాజాలు | జిలేబి | నూనె |
| మినుములు | గసగసాలు | ఉలవలు | ధనియాలు |

© SCERT not to be republished

| తినుబండారాలు | కిరాణాసామానులు |
|---|---|
| | |

(ఈ) కింది వాక్యాలను గీతలలో అందంగా రాయండి.

గారెలు బూరెలు తిందామా?

చేసిన మేలు మరవకు

© SCERT not to be republished

## IV సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



(ఆ) కింది గేయాన్ని పొడిగించి చెప్పండి.



ఆవులు చెప్పేదేమిటని?

రోజూ పాలు తాగమని

కుక్కలు చెప్పేదేమిటని?

. . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . .

. . . . . . . . . . . . . .

© SCERT not to be republished

## V ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) పక్షుల బొమ్మలు సేకరించండి. చార్టుమీద అతికించండి. ఏ ఏ భాషల్లో ఏమంటారో రాయండి.



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. గేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయాన్ని ధారాళంగా చదవగలను. ా, ే పదాలను గేయంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | ా, ే ఉన్న అక్షరాలు చేరిన పదాలను, చిన్న చిన్న వాక్యాలను చదవగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4. | ా, ే ఉన్న అక్షరాలు చేరిన పదాలను, వాక్యాలను చూడకుండా రాయగలను. | ఔను / కాదు |
| 5. | గేయాన్ని పొడిగించి చెప్పగలను. | ఔను / కాదు |